క్లుప్తంగా

కమిషనర్‌తో డీఆర్వో భేటీ



నెహ్రూనగర్: గుంటూరు జిల్లా రెవెన్యూ అధికారిగా(డీఆర్వో) బాధ్యతలు స్వీకరించిన ఖాజావలి నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులను శుక్రవారం కమిషనర్ చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. పూల మొక్క అందజేశారు. వివిధ అంశాలపై చర్చించుకున్నారు.

ఈస్ట్ ఎంఈఓ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలి



గుంటూరు ఎడ్యుకేషన్: గుంటూరు తూర్పు, పశ్చిమ ఎంఈఓ కార్యాలయాలను విభజించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి సీవీ రేణుకకు మోడల్ టీచర్స్ యునైటెడ్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మురికిపూడి దేవపాల్, చందోలు రవికుమార్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం డీఈవో కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. తూర్పు ఎంఈఓ కార్యాలయాన్ని పరిపాలనా సౌలభ్యం కోసం పాత బస్టాండ్ సెంటర్‌లోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేయాలని కోరారు. గుంటూరు నగరపాలకసంస్థ పరిధిలోని ప్రాథమిక, యూపీ, హైస్కూళ్లలో పని చేస్తున్న ఉపాధ్యాయులను సంబంధిత స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల్లోనే మ్యాపింగ్ చేయాలని, దీనికి విరుద్ధంగా రూరల్ పరిధిలోని పాఠశాలలకు పంపరాదని పేర్కొన్నారు. అప్ గ్రేడ్ అయిన యూపీ, హైస్కూళ్లకు స్కూల్ అసిస్టెంట్ పోస్టులు మంజూరు చేయాలని కోరారు.

కాలు జారి బావిలో పడి వ్యక్తి మృతి

లక్ష్మీపురం:ఇంటికి దూరంగా ఉన్న ఓ బావిలో గురువారం అర్ధరాత్రి కాలు జారిపడి వ్యక్తి మృతి చెందిన ఘటనపై పట్టాభిపురం పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. వివరాలు.. నేతాజీ నగర్ 4వ లైన్ ప్రాంతానికి చెందిన పేరుమాళ్ల సుందర్‌రాజన్(55) వంట మాస్టర్‌గా పని చేసుకుంటూ జీవనం సాగిస్తుంటాడు. అతడికి భార్య, ఇద్దరు మగ సంతానం ఉన్నారు. అయితే గురువారం అర్ధరాత్రి నేతాజీ నగర్ వీధి చివర ఉన్న బావిలో కాలి జారి పడిపోయి మృతి చెందాడు. శుక్రవారం మధ్యాహ్నం స్థానికులు బావిలో పడి ఉన్నట్లు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని బావిలో నుంచి బయటకు తీయించారు. కేసు నమోదు చేశారు.

ప్రాచీన కళలను కాపాడాల్సిన బాధ్యత మనదే

తులసి రామచంద్ర ప్రభు



గుంటూరు వెస్ట్(క్రీడలు): కర్రసాము లాంటి ప్రాచీన కళలను కాపాడుకోవాల్సిన బాధ్యత యువతపై ఉందని తులసి గ్రూప్ ఆఫ్ కంపెనీ చైర్మన్ తులసి రామచంద్ర ప్రభు తెలిపారు. శుక్రవారం స్థానిక రాజేంద్ర నగర్‌లోని ఆయన కార్యాలయంలో ఈ నెల 10వ తేదీన స్థానిక టీజేపీఎస్ కళాశాలలో నిర్వహించనున్న ఏన్షెంట్ ఇండియన్ శిలంబమ్ ఫెడరేషన్ సౌత్ ఇండియా చాంపియన్‌షిప్‌కు సంబంధించి టీ–షర్ట్స్, స్పోర్ట్స్ సామగ్రిని లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రభు మాట్లాడుతూ 250 మంది పాల్గొనే ఈ ఈవెంట్ మన గుంటూరులోనే జరగడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో చీఫ్ పాట్రన్ ఉగ్గిరాల సీతారామయ్య, తులసి గ్రూప్ ఎండీ యోగేష్ చంద్ర, ఫెడరేషన్ అధ్యక్షులు జిడుగు సుబ్బారావు, శివారామకృష్ణ వర్మ పాల్గొన్నారు.

నేడు హిందూ మేనేజ్‌మెంట్ కళాశాలలో గ్రాడ్యుయేషన్ డే



గుంటూరు ఎడ్యుకేషన్: అమరావతిరోడ్డులోని హిందూ మేనేజ్‌మెంట్ కళాశాలలో శనివారం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్వీ రమణ తెలిపారు. శుక్రవారం కళాశాలలో గ్రాడ్యుయేషన్ డే బ్రోచర్లు విడుదల చేశారు. శనివారం ఉదయం 10 గంటలకు గ్రాడ్యుయేషన్‌డేతో పాటు మధ్యాహ్నం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పూర్వ విద్యార్థుల సమావేశంలో ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ దక్షిణామూర్తి, ఐక్యూఏసీ కో–ఆర్డినేటర్ డాక్టర్ కె.లలిత, డి.కళ్యాణి పాల్గొన్నారు.

అర్హత లేనివారికి అందలం

- 18 మంది ఏఈలకు 8 మంది మాత్రమే..
- ఎమినిటీ సెక్రటరీలను వినియోగించుకోవాలని ఈఎన్‌సీ ఉత్తర్వులు
- వ్యతిరేకిస్తున్న ఏఈల అసోసియేషన్
- ఏఈల లేకపోవడంతో ఎక్కడి పనులు అక్కడే నిలిచిన వైనం

కార్పొరేషన్‌లో ఏఈల కొరత



నగరపాలక సంస్థ కార్యాలయం

నెహ్రూనగర్: రాజధాని ప్రాంతంలో గుంటూరు నగరానికి ప్రాధాన్యం ఉంది. కార్పొరేషన్ అభివృద్ధిపై అందరి దృష్టి ఉంటుంది. పురాతన నగరామే అయినా అన్ని కార్యక్రమాలకు వేదిక. అభివృద్ధి పనులు ముందుకు తీసుకెళ్లడానికి ఇంజినీరింగ్ అధికారులు కొరత వేధిస్తోంది. సుమారు పది లక్షల జనాభా కలిగిన గుంటూరు నగరపాలక సంస్థకు పూర్తి స్థాయిలో ఇంజినీరింగ్ అధికారులు లేరు. కేటాయించాల్సిన ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేయడం లేదు. వార్డు ఎమినిటీ సెక్రటరీలకు ఏఈల విధులు అప్పగిస్తున్నారు. ఈమేరకు ఈ నెల 22వ తేదీన ఇంజినీరింగ్ ఇన్ చీఫ్(ఈఎన్‌సీ) ఉత్తర్వులు జారీ చేశారు. వార్డు ఎమినిటీ సెక్రటరీలకు ఇన్‌చార్జి ఏఈలుగా పోస్టింగ్ కల్పించారు.

18 మంది ఏఈలకు 8 మంది మాత్రమే..

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో 18 మంది ఏఈలు(అసిస్టెంట్ ఇంజినీర్) ఉండాల్సి ఉండగా కేవలం 8 మంది మాత్రమే ఉన్నారు. మిగిలిన 10 స్థానాల్లో వార్డు ఎమినిటీ సెక్రటరీలకు ఇన్‌చార్జి ఏఈలుగా బాధ్యతలు అప్పగిస్తు నగర కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. వార్డు ఎమినిటీ సెక్రటరీలకు ఇన్‌చార్జి ఏఈలుగా పోస్టింగ్ ఇవ్వడంపై రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఏఈలు ఈఎన్‌సీ ఇచ్చిన ఉత్తర్వులపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈఎన్‌సీ ఉత్తర్వులను వ్యతిరేకిస్తూ కొద్ది రోజుల్లో ఏఈల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈఎన్‌సీని కలసి వినతి పత్రం అందజేసేందుకు సిద్ధమయ్యారు.

4గురు ఈఈలకు ఇద్దరు మాత్రమే విధుల్లో..

గుంటూరు నగరపాలక సంస్థ నాలుగురు ఈఈలు(ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు) ఉండాల్సి ఉండగా ఇద్దరు మాత్రమే విధుల్లో ఉన్నారు. మిగిలిన ఇద్దరు వేరే మున్సిపల్ కార్పొరేషన్లకు బదిలీ కావడంతో ప్రస్తుతం ఈఈ కోటేశ్వరరావు, సుంద్రరామిరెడ్డి నాలుగురు ఈఈలు చేయాల్సిన పనిని ఇద్దరు చేయాల్సిన పరిస్థితి.

అంతర్గత బదిలీలపై కినుక

నగరపాలక సంస్థలో ఇటీవల చేపట్టిన అంతర్గత బదిలీల్లో కూడా సిఫార్సులు మేరకే ఏఈలు, డీఈఈలు, ఈఈలు కేటాయింపు జరిగింగాయి. ఈస్ట్ ఎమ్మెల్యే ఇక్కడ పనిచేస్తున్న ఏఈల బదిలీపై అసంతృప్తిగా వ్యక్తం చేస్తున్నారు. వెస్ట్‌లోనూ అదే పరిస్థితి ఉందని సమాచారం.

సెక్రటరీలకు అధిక భారమే

వార్డు ఎమినీటి సెక్రటరీలు తెల్లవారుజామునే విధుల్లో ఉండి వాటర్ శాంపిల్స్ సేకరిస్తారు. దీంతో పాటు వార్డులో జరిగే అభివృద్ధి పనులు, వాటర్ ట్యాప్ కనెక్షన్ వంటి పనులను పర్యవేక్షిస్తుంటారు. దీంతో పాటు అదనంగా ఏఈ విధులు కేటాయించడంతో వారికి మరింత పని భారం పెరిగే అవకాశం ఉంది. అభివృద్ధి పనులకు సంబంధించి ఎస్టిమేట్ వేయడంతో పాటు, ఎంబుక్ సిద్ధం చేయడం వంటి కార్యక్రమాలతో పాటు అదనంగా సెక్రటరీలు విధులు చేయాలంటే భారంగా భావించాల్సిన పరిస్థితి నెలకొంది. వీరితో పాటు సపోర్టింగ్ స్టాఫ్‌గా కొంత మందిని కేటాయిస్తే వీరికి పని ఒత్తిడి తగ్గే అవకాశం ఉంది.

ఎక్కడ వేసిన గొంగళి అక్కడే...

ఏఈల కొరతతో గుంటూరు నగరంలో జరగాల్సిన సుమారు వంద కోట్ల పనులు ఎక్కడివక్కడే ఆగిపోయాయి. ఎన్నికలు ముగిసిన ఇసుక కొరత రావడంతో పనులు ప్రారంభం కాలేదు. ఎన్నికలు అయిపోయి ఐదు నెలలు గడుస్తున్నా ఇప్పటికి కూడా ఆశించిన స్థాయిలో ఇసుక అందుబాటులోకి రావడంతో నగరంలో అభివృద్ధి పనులు పూర్తి స్థాయిలో ప్రారంభం కాలేదనే చెప్పుకోవచ్చు. దీంతో ఇంజినీరింగ్ అధికారుల అంతర్గత బదిలీలు అయిన తరువాత పనులు ప్రారంభించవచ్చని కాంట్రాక్టర్లు భీష్మించుకుని కూర్చోవడంతో అభివృద్ధి పనులు ప్రారంభం కాలేదనే తెలుస్తుంది.

అపార్ నమోదులో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

డీఈఓ సీవీ రేణుక



మాట్లాడుతున్న డీఈఓ సీవీ రేణుక

గుంటూరు ఎడ్యుకేషన్: అపార్ నమోదులో నిర్లక్ష్యంగా వ్యవహరించే ప్రధానోపాధ్యాయులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా విద్యాశాఖాధికారి సీవీ రేణుక హెచ్చరించారు. శుక్రవారం మార్కెట్ సెంటర్లోని శ్రీవేంకటేశ్వర విజ్ఞాన మందిరంలో అపార్ నమోదుపై గుంటూరు తూర్పు, పశ్చిమ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా రేణుక మాట్లాడుతూ అపార్ నమోదు విషయంలో గుంటూరు జిల్లా స్థాయి రాష్ట్రంలో 22వ స్థానంలో ఉండటం దురదృష్టకరమని అన్నారు. అన్ని యాజమాన్యాల్లోని ప్రధానోపాధ్యాయులు అపార్ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. నగరపాలకసంస్థ డెప్యూటీ కమిషనర్ జీహెచ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ జీఎంసీ పాఠశాలల్లో తక్షణమే అపార్ నమోదు పూర్తి చేయాలని, డీఈఓ కోరిక మేరకు ఆధార్ కేంద్రాలను ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

16 పాఠశాలలకు షోకాజ్ నోటీసులు

సమావేశానికి గైర్హాజరైన 16 పాఠశాలలకు డీఈఓ సీవీ రేణుక షోకాజ్ నోటీసులు జారీ చేశారు. సమావేశంలో గుంటూరు డీవైఈఓ పి.వెంకటేశ్వరరావు, తూర్పు, పశ్చిమ ఎంఈఓలు జ్యోతికిరణ్, నాగేంద్రమ్మ, అబ్దుల్ ఖుద్దూస్, ఉర్దూ డీఐ షేక్ ఎండీ ఖాసిం పాల్గొన్నారు.

ఆకట్టుకున్న భక్త మార్కండేయ హరికథాగానం



నగరంపాలెం: స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై శుక్రవారం కళ్లం హరనాథరెడ్డి చారిటీస్ ఆధ్వర్యంలో దివంగత కళ్ళం హరనాథరెడ్డి జయంతి నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రముఖ విద్యావేత్త నూతలపాటి తిరుపతయ్యను సత్కరించారు. పలువురు వక్తలు హాజరై హరనాథరెడ్డి సేవలను కొనియాడారు. అనంతరం వేదవతి భాగవతారిణి, భక్తమార్కండేయ హరికథాగానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సిహెచ్.మస్తానయ్య, కార్యదర్శి బొర్రా ఉమామహేశ్వరరావు, బొల్లేపల్లి సత్యనారాయణ, డాక్టర్ మన్నె సుబ్బారావు పాల్గొన్నారు.

ఎంఈవోలకు స్థానచలనం

గుంటూరు ఎడ్యుకేషన్: గుంటూరు తూర్పు, పశ్చిమ మండలాల ఎంఈఓలకు పరస్పరం స్థాన చలనం కలిగిస్తూ పాఠశాల విద్య ఆర్జేడీ బి. లింగేశ్వరరెడ్డి శుక్రవారం ఉత్తర్వులు విడుదల చేశారు. పశ్చిమ–1 ఎంఈఓగా ఉన్న అబ్దుల్ ఖుద్దూస్‌ను తూర్పు–1 ఎంఈఓగా నియమించారు. అదే విధంగా తూర్పు ఎంఈఓ–1గా ఉన్న పులిపాక ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం బీవీ రమణయ్యకు పశ్చిమ–1 ఎంఈఓగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. వీరితో పాటు తూర్పు–2 ఎంఈఓ కె.నాగేంద్రమ్మ, పశ్చిమ–2 ఎంఈఓ కె. జ్యోతికిరణ్‌కు పరస్పర స్థానం చలనం కలిగింది.

శివారు కాలనీల్లో మట్టిరోడ్లే దిక్కు..

అభివృద్ధికి ఆమాడదూరంలో కాలనీలు..

- నిలిచిన తారురోడ్డు నిర్మాణ పనులు..
- రాత్రివేళల్లో చోదకులకు కానరాని వంతెన
- పట్టించుకోని పాలకులు



గోయల్‌కాలనీలో ఓ మట్టి రోడ్డు..

నగరంపాలెం: కాలనీలుగా ఏర్పడి ఏళ్లు గడిచాయి. దీంతో వందల్లో కుటుంబాలు స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకుని జీవిస్తున్నారు. ఇప్పటికి కాలనీలు మౌలిక వసతులకు నోచుకోలేదు. తొలినాళ్లల్లో ఉన్న పరిస్థితులు ప్రస్తుతం కనిపిస్తున్నాయి. ఇక్కడ మట్టిరోడ్లు, లోతట్టు ప్రాంతం. అటుగా రాకపోకలు సాగించాలంటే కష్టమవుతోంది. ఇటీవల కురిసిన వర్షాలకు చిన్నపాటి చెరువులను తలపించాయి. చుట్టు పక్కల ఖాళీ స్థలాల్లో పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగాయి. 21వ డివిజన్‌లోని గోయల్‌కాలనీ, భాను ప్రసాద్‌కాలనీల వాసులకు వెతలు తప్పడం లేదు..

పదేళ్ల క్రితమే..

సుమారు పదేళ్ల క్రితం గోయల్‌కాలనీ, భానుప్రసాద్‌కాలనీలు ఏర్పడ్డాయి. ఈ కాలనీల్లో సుమారు ఐదారు వందలకు పైగా కుటుంబాలు జీవిస్తున్నాయి. వీరంతా మధ్యతరగతి వారే. మొదటి నుంచి మట్టి రోడ్లు కావడంతో రాకపోకలకు కష్టంగా ఉండేది. నడిచి వేళల్లో ఏమాత్రం కాలు తప్పినా గుంతల్లో పడిపోవాల్సిందే. మోటారుసైకిళ్లు అయితే రహదారి చదునుగా ఉన్న చోట నిలపుదల చేసి ఇళ్లల్లోకి వెళ్లక తప్పదు. ఇక్కడ కనీస మౌలిక సౌకర్యాలను కల్పించడంలో జీఎంసీ అధికారులు, పాలకులు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారు. గోయల్‌కాలనీలోని ఐదు వీధుల్లోనూ ఇంచు మించు అదే పరిస్థితి. కొన్ని చోట్ల కాల్వలకు పగుళ్లచ్చాయి. మురుగునీరు ముందుకు కదలదు. దీంతో దోమలు, కీటకాలు ఎక్కువై, ఇళ్లల్లోని ఆహార పదార్థాలపై వాలుతున్నాయని స్థానిక మహిళలు చెబుతున్నారు. అంటువ్యాధులు బారిన పడే ప్రమాదం ఉందని భయంగా ఉంటుందని వాపోయారు. పందుల సంచారం కూడా ఎక్కువగా ఉంది. కాల్వ పగుళ్ల కారణంగా ఇళ్ల మెట్ల పగుళ్లు ఏర్పడ్డాయి. ఇళ్లల్లోకి వెళ్లేందుకు కొంచెం కష్టంగానే ఉందని ఓ మహిళ తెలిపింది.



గోయల్‌కాలనీలో నిలిచిన మురుగు, పగుళ్లుచ్చిన మెట్లు

కానరాని డ్రైయిన్లు..

భానుప్రసాద్‌కాలనీలో సైడు కాలువలు అస్తవ్యస్తంగా మారాయి. వాటిపై పిచ్చిమొక్కలు పెరిగాయి. పూడిక తీత పనులు చేయడం లేదు. ఇంటింటా చెత్త సేకరించేందుకు రావడం లేదు. డ్రైయిన్లలో పిచ్చిమొక్కలు, గడ్డి, ఇతరత్రా మొక్కలు ఏపుగా పెరిగాయి. రాత్రివేళల్లో దోమల సంచారం ఎక్కువగా ఉంది. ఇళ్లల్లో దోమలు ఱు రయ్..రయ్‌మంటూ తిరుగుతాయి.

నిలిచిన రోడ్డు పనులు..

కృష్ణబాబుకాలనీ ప్రధాన రహదారి తారురోడ్డుగా వేసేందుకు ప్రతిపాదనలు చేపట్టారు. ఈ క్రమంలో ఇటీవల రహదారిపై కంకర, చిప్స్‌తో నిర్మాణ పనులు ప్రారంభించారు. అయితే వారాలు గడిచిన పనులు ప్రారంభించలేదు. దీంతో భారీ వాహనాల రాకపోకలతో దుమ్ము, ధూళి ఎక్కువగా వస్తోంది. దీంతో వెనుక వచ్చే వాహనదారుల ముఖాలు దుమ్ముతో నిండిపోతున్నాయి. అంతేగాక వాహనాలు వెళ్లాక ఇళ్ల ముందు గేట్లు, వంట పాత్రలు తెల్లని దుమ్ముతో పేరుకుపోతున్నాయి. దాదాపు రెండు కిలోమీటర్ల పొడవున్నా ఈ రహదారి మీదగా శ్రీనివాసరావుపేట, నల్లచెరువు, సంపత్‌నగర్, లాల్‌పురం, ఏటుకూర్ వైపుగా వెళ్తుంటారు.

హెచ్చరిక బోర్డులూ లేవు..

చుట్టుగుంట నుంచి కృష్ణబాబుకాలనీ మీదగా లాల్‌పురం వెళ్లే రహదారి చాలా అనువుగా ఉంటుంది. అయితే రహదారి మొదట్లోని వంతెన ప్రమాదభరితంగా మారింది. గతంలో రహదారి విస్తరణ పనులు జరుగుతున్న వేళ.. వంతెనపై శ్లాబ్ నిర్మాణాలు చేపట్టలేదు. అలాగే వదిలేశారు. దీంతో రాకపోకలు చేసే వాహనదారులకు చాలా ఇబ్బందిగా మారింది. పగటి వేళ ప్రయాణ సమయంలో వంతెన కనిపిస్తోంది. రాత్రివేళల్లో అయితే కనిపించడం కష్టమే. వంతెనపై శ్లాబ్ నిర్మాణాలు చేపడితే మరింత ప్రయోజనమని స్థానికులు కోరుతున్నారు.



కృష్ణబాబుకాలనీ ప్రధాన రహదారిలో తారురోడ్డు పనులు నిలిచిపోవడంతో దుస్థితి..



చుట్టుగుంట- లాల్‌పురం రోడ్డు వెళ్లే దారిలో ప్రమాదకరంగా వంతెన..

పొట్టి శ్రీరాములు చిరస్మరణీయులు



పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మేయర్ కావటి మనోహర్‌నాయుడు



పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న అవోపా ప్రతినిధులు

నెహ్రూనగర్: అమరజీవి పొట్టి శ్రీరాములు చిరస్మరణీయులని నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు అన్నారు. శుక్రవారం ఆంధ్ర అవతరణ దినోత్సవం సందర్భంగా నగరంలోని హిందూ కాలేజీ సెంటర్ వద్ద ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం కావాలనే ఉద్దేశంతో ప్రత్యేక తెలుగు రాష్ట్రం ఏర్పాటు కోసం ఏకంగా 56 రోజుల పాటు నిరాహార దీక్ష చేసి, తన ప్రాణాలను పణంగా పెట్టి ప్రత్యేక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సాధించారని తెలిపారు. మొదటి నుంచి గాంధీ భావాలకు ప్రభావితమై, ఆయన మార్గం అయిన అహింసా మార్గంలోనే నడిచారని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ఈచంపాటి వెంకట కృష్ణా, వడాల సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

తెలుగువాడి ఆత్మగౌరవం అమరజీవి పొట్టి శ్రీరాములు

గుంటూరు మెడికల్: తెలుగువాడి ఆత్మగౌరవం అమరజీవి పొట్టి శ్రీరాములు అని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్(ఏబీవీపీ) రాష్ట్ర కార్యదర్శి సూళ్ళూరు యచంద్ర పేర్కొన్నారు. ఏబీవీపీ గుంటూరు నగర శాఖ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని రమేష్ హాస్పిటల్ కూడలిలో ఉన్న అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో గుంటూరు నగర కార్యదర్శి ఈశ్వర్ లాల్, సంయుక్త కార్యదర్శి జాషువా, నగర సంఘటన కార్యదర్శి సాయి పాల్గొన్నారు.

అమరజీవి త్యాగాన్ని మరువలేము

గుంటూరు ఎడ్యుకేషన్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రా విర్భావం ద్వారా దేశంలో భాషాప్రయుక్త రాష్ట్రాలకు నాంది పలికిన శ్రీపొట్టి శ్రీరాములు త్యాగాన్ని మరువలేమని ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్(అవోపా) జిల్లా అధ్యక్షుడు కేవీ బ్రహ్మం తెలిపారు. శుక్రవారం రాష్ట్రావతరణ దినోత్సవం సందర్భంగా ఆర్.అగ్రహారంలోని ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. శ్రీపొట్టి శ్రీరాముల త్యాగ ఫలితంగా రాష్ట్రం ఏర్పడిందని, ఆ మహనీయుని త్యాగాన్ని ప్రజలందరూ స్మరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అవోపా కార్యదర్శి రాధాకృష్ణయ్య, కోశాధికారి మహంకాళి శ్రీనివాసరావు, మద్ది సాయి రమేష్, గోపాల్‌రావు, అమర రమేష్, మిరియాల మోహన్‌రావు పాల్గొన్నారు.

శ్రీనగర్‌కాలనీలో..

గుంటూరు ఎడ్యుకేషన్: ఆంధ్ర రాష్ట్రావతరణ కోసం ప్రాణాలర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు సందర్శించిన ఇంటిని శుక్రవారం అవర్ స్టేట్ అవర్ లీడర్–ఇండియన్ ఇంటిలెక్చువల్ ఫోరం ప్రతినిధులు సందర్శించారు. తదనంతర కాలంలో స్మారకచిహ్నంలా ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఫోరం వ్యవస్థాపకుడు జి.శాంతమూర్తి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

దార్శనికుడు పాటిబండ్ల సీతారామయ్య

మాజీ పోలీస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు



పాటిబండ్ల విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

గుంటూరు ఎడ్యుకేషన్: దార్శనికుడు పాటిబండ్ల సీతారామయ్య అని మాజీ పోలీస్ ఉన్నతాధికారి ఏబీ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. లక్ష్మీపురంలోని శ్రీపాటిబండ్ల సీతారామయ్య సీబీఎస్ఈ పాఠశాలలో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు పాటిబండ్ల సీతారామయ్య జయంత్యుత్సవాన్ని గురువారం నిర్వహించారు. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సమాజ నిర్మాణానికి తమ వంతుగా సీతారామయ్య 1920లోనే 56 ఎకరాల పొలాన్ని ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ పరిశోధన సంస్థకు ఇవ్వడం అనేది ఆయన దానశీలతకు నిదర్శనం అని కొనియాడారు. పాఠశాల కమిటీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే దేవినేని మల్లికార్జునరావు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరంలో బ్రిటీషు పాలకులకు వ్యతిరేకంగా తన ఇంటి నుంచే ఉద్యమాన్ని నడిపించిన సమరయోధుడు పాటిబండ్ల సీతారామయ్య అని కొనియాడారు. పాఠశాల కమిటీ గౌరవాధ్యక్షుడు డాక్టర్ యలమంచిలి శివాజీ, కరస్పాండెంట్ పాటిబండ్ల విష్ణువర్ధన్ మాట్లాడారు. ఈసందర్భంగా విశ్రాంత అదనపు ఎస్పీ వెల్లంకి లక్ష్మీనారాయణరావు, చరిత్ర పరిశోధకుడు పాపినేని సాయి, రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన్ జాతీయ అధ్యక్షుడు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వరరావు, కృషీవలుడు, యలమంచిలి ధన కోటేశ్వరరావు, 1962లో పాఠశాల ప్రథమ విద్యార్థి అయిన పాటిబండ్ల సీతారామయ్యను సత్కరించారు. కార్యక్రమంలో పాలకవర్గ ఉపాధ్యక్షుడు డాక్టర్ సూర్యదేవర హనుమంతరావు, సభ్యులు మాదల రాజేంద్రప్రసాద్, కొడాలి నాగమల్లేశ్వరరావు, మదమంచి రవీంద్ర, గింజుపల్లి వరప్రసాదరావు, జొన్నలగడ్డ రామారావు, కిలారి రాజన్ బాబు, అత్తోట సుబ్బారావు, అకడమిక్ డైరెక్టర్ లేళ్ల కృష్ణవేణి, ప్రిన్సిపాల్ జంపని పద్మజ పాల్గొన్నారు.

గురుదాస్ దాస్ గుప్తాకు ఘన నివాళి

లక్ష్మీపురం: దేశంలో కార్మిక వర్గానికి సంబంధించిన సంక్షేమం, సమస్యల పరిష్కారం కొరకు అన్ని కార్మిక సంఘాలను ఏక తాటిపైకి తీసుకువచ్చిన ఘనత గురుదాస్ దాస్ గుప్తాకే దక్కుతోందని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఓబులేసు అన్నారు. ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్(ఏఐటీయూసీ) 105వ ఆవిర్భావ దినోత్సవం, ఏఐటీయూసీ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంటు సభ్యులు గురుదాస్ దాస్ గుప్తా వర్ధంతి సందర్భంగా స్థానిక కొత్తపేటలోని మల్లయ్య లింగం భవన్‌లో సభ నిర్వహించారు. గురుదాస్ దాస్ గుప్తా చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. గుంటూరు జీజీహెచ్‌లోని(జీజీహెచ్ ఆటో స్టాండ్) ఏఐటీయూసీ అరుణ పతాకాన్ని ఆటో కార్మికుల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షుడు ఆకేటి అరుణ్ కుమార్, ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వెలుగూరి రాధాకృష్ణమూర్తి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్ మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు చల్ల చిన్న ఆంజనేయులు, బందెల రవికుమార్, కోట మాల్యాద్రి, రావుల అంజిబాబు, కిషోర్, బాషా, కూరాకుల రాంప్రసాద్, మంగ శ్రీనివాసు, సత్యనారాయణ పాల్గొన్నారు.

మున్సిపల్ పాఠశాలల్లో ఖాళీలను ప్రకటించాలి

గుంటూరు ఎడ్యుకేషన్: గుంటూరు నగరపాలకసంస్థతో పాటు మున్సిపల్ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయుల ఉద్యోగోన్నతులకు సంబంధించిన ఖాళీలను ప్రకటించాలని జిల్లా విద్యాశాఖాధికారి సీవీ రేణుకకు నోబుల్ టీచర అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.హైమారావు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు శుక్రవారం డీఈఓ కార్యాలయంలో రేణుకను కలిసి వినతి పత్రం సమర్పించారు. జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్ ఖలీల్ మాట్లాడుతూ అప్‌గ్రేడ్ అయిన ఐదు పాఠశాలలకు హెచ్‌ఎం, స్కూల్ అసిస్టెంట్ పోస్టులను మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్వీ జగదీష్‌బాబు, ఆర్థిక కార్యదర్శి జి.అంతోనీబాబు, నగర అధ్యక్షుడు పి.సాయి విశ్వనాథ్ పాల్గొన్నారు.

- **పేదలకు అన్నదానం**

నగరంపాలెం: మాదిగ జన సేవా సమితి (ఎంజీఎస్ఎస్) తొమ్మిదోవ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం బ్రాడీపేట లోని నిర్మల్‌హృదయ్‌లో అనాథలకు అన్నదానం తోపాటు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్, మాదిగ జన సేవా సమితి అధ్యక్షులు పి. మోహన్ రావు, కార్యదర్శి పి.సత్య రాజు పాల్గొన్నారు.

GENERAL NOTICE

IN THE COURT OF THE I ADDL.CIVIL JUDGE (SENIOR DIVISION)::GUNTUR

I.P No: 45 /2024

BETWEEN :

Jonnalagadda Rama Rao, S/o.Narasimha Rao, Jonnalagadda Jaya Sudha, W/o. Rama Rao, Both are R/o. Door No. 12-16-68, 5th Lane, Krishna Thulasi Nagar, Swarnabharathi Nagar Area Guntur City & Dist. .....Petitioners

And

1)Dr. N.V.L.S Raja, S/o.N.Dasaiah, Prop. M/s. Raja Children's Hospital, D.No.25-10-185, 1st Lane Srinivasa Rao Thota, Nallacheruvu Road, Near Sri Venkateswara Swamy Temple, Guntur City., 2)Dr. Anand Prakash Babu, S/o.Not known, Occ.Doctor, Door No.2-3-9/1, Gummadi Hospital, Kothapeta, Guntur City,3)Koona Yedukundalu, S/o.Anjaneyulu, R/o.D.No. 1-31, 113-Thalluru(Vill), Phirangipuram (Md), Guntur Dt.,4)Nurkurthi Venkateswara Rao, S/o.Not Known, Flat No.201, Happy Homes Apartments, 1st Lane, Mallikarjuna Puram, Guntur City.,5)P.Usha Rani, W/o. Not Known, Flat No.301, Tonigo Restaurant, Opp.J.K.C.College Road, Guntur City, 6)Gadela Srinivasa Rao, S/o. Samba Siva Rao, No.5, Rohini Complex, Castle Mandi Arabic Restaurant, 25-20, Brodipet, Guntur City., 7)Yagarthi Lakshmi Vani, W/o.Venkateswara Rao, Door No.26-28-177, 2nd Lane, A.T.Agraharam, Guntur City., 8)Inturi Siva Rama Krishna, S/o.Not known, Flat No.501, Sitharam Olympic Towers A.T.Agraharam, 4th Lane, Near ISKON Temple, Reddy College Road, Mala Reddy Nagar, Guntur City, 9)The Official Receiver, District Court Complex, Guntur City. .....Respondents

[illegible] తేది: 04-11-2024 [illegible]

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు).

వాయిదా తేది: 04-11-2024.

YEDUKONDALA RAO DAGGUPATI

Advocate for Petitioners, 83-8-650, 8th Lane, Balaji Nagar, Gunt. Guntur Cell: 8121817055